పత్రికాప్రకటన కాకినాడ, 12.5.2019

కాకినాడ సాగరతీరంలో శిల్పారామం వేదికగా 8 రోజుల పాటు నిర్వహిస్తున్న సమ్మర్ ఫెస్టివల్-2019ను జిల్లా ప్రజలు ఆస్వాదించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు.

స్థానిక బీచ్‌రోడ్, శిల్పారామం ప్రాంగణంలో ఈ నెల 12వ తేదీ నుండి 19వ తేదీ వరకూ నిర్వహిస్తున్న సమ్మర్ ఫెస్టివల్-2019 ఉత్సవాలను ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి సెలవుల్లో ఆహ్లాదకరమైన సముద్ర తీరంలో జిల్లా ప్రజలకు వినోదం అందించేందుకు సమ్మర్ ఫెస్టివల్‌ను రాష్ట్ర శిల్పారామం సొసైటీ నిర్వహించడం ముదావహమన్నారు. ఈ నెల 12 నుండి 19వ తేదీ వరకూ శిల్పారామం కళావేదికపై సాయంత్రం 6 గం.ల నుండి 8 గం. వరకూ సాంస్కృతి, సాంప్రదాయలు ఉట్టిపడే సంగీత, నృత్య కార్యక్రమాలతో పాటు, ప్రజలను రంజింప చేసే జానపద నృత్యాలు, సంగీత విభావరులు, మేజిక్, మిమిక్రి షోలు వేసవిలో పజలకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిచగలవన్నారు. తొలిరోజు ప్రాంరభ వేడుకలలో తిరుపతికి చెందిన బి.ఎన్.రెడ్డి ఆద్వర్యంలో ఆభినయ ఆర్ట్స్ సంస్థ కళాకారులచే ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు, సుచిత్ర క్రియేషన్స్ కళాకారిణి పూర్ణిమ ఆలపించిన సినీగేయాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి.

సమ్మర్ ఫెస్టివల్ వేడుకల్లో భాగంగా ఈ నెల 13వ తేదీన యస్.సూరిబాబు, శ్రీమన్నారాయణ బృందంచే మేజిక్ షో, మిమిక్రీ, 14వ తేదీన నాట్యభారతి, కాకినాడ కళాకారులు ఆకెళ్ల పద్మావతి బృందం చే కూచిపూడి నృత్యం, 15న నృత్యాంజలి అకాడమి, కాకినాడ కళాకారులు కృష్ణవేణీ బృందం కూచిపూడి నృత్యం ప్రదర్శనలు ఉంటాయని శిల్పారామం ఏఓ కృష్ణప్రసాద్ తెలిపారు. అలాగే 16వ తేదీన తానం స్ట్రీమ్ ఆఫ్ మ్యూజిక్, గణేష్ బృందంచే సినీ సంగీత విభావరి, 17వ తేదీన భగవతీ నృత్యాంజలి కళాకారులు జ్యోతి బృందం, 18న శ్రీ కూచిపూడి నృత్యనికేతన్ కళాకారులు కళ్యాణీ మాధవి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు, 19న సుచిత్రా క్రియేషన్స్ వారి సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

ఈ ఉత్సవాల్లో కాకినాడ ఆర్‌డిఓ రాజకుమారి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)